నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 13, 2023 | ADILABAD | పేజీలు : 12 PAGES


## దేవీ పూజకు వేళాయే..

మధ్య పేజీలో

- 15 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారి దర్శనం
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ముస్తాబైన బాసర సరస్వతీ ఆలయం
- భారీగా తరలిరానున్న భక్తులు
- గోదావరిలో పుష్కలంగా నీరు



ఉత్సవాలకు ముస్తాబైన అమ్మవారి గర్భ గుడి, సరస్వతీ అమ్మవారు



గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలను స్వీకరిస్తున్న లక్ష్మణచాంద, నర్సాపూర్(జీ) మండలాల లబ్ధిదారులు

## గృహ లక్ష్మి @ 6,292

- నిర్మల్ జిల్లావ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపిక
- మూడు దశల్లో రుణం మంజూరు
- వంద శాతం రాయితీతో రూ.3 లక్షలు

2లో..

**సొంతింటి కలను** సాకారం చేసేందుకు రాష్ట్ర సర్కారు గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా.. అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 53,333 దరఖాస్తులు రాగా.. 6,292 మందిని గుర్తించారు. ఇందులో నిర్మల్ నియోజకవర్గంలో 2,594, ముథోల్‌లో 2,422, ఖానాపూర్‌లో 1,276 మంది అర్హులను ఎంపిక చేశారు. ఈ పథకంలో భాగంగా సొంత జాగ ఉండి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3 లక్షలు మూడు విడుతల్లో ఉచితంగా అందించనుంది. 100 శాతం రాయితీతో ఇస్తుండడంతో పేదల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయి. **- నిర్మల్ అర్బన్, అక్టోబర్ 12**

## మంచు దుప్పటి..

***ఉమ్మడి ఆదిలాబాద్*** *జిల్లాలో భిన్న వాతావరణం నెలకొంది. పగటి ఉష్ణోగ్రతలు దాదాపు 39 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుంటే.. రాత్రి టెంపరేచర్ 19 డిగ్రీలుగా ఉంటుంది. పగలు ఉక్కపోస్తుండగా.. రాత్రి చలి పెడుతున్నది. నైరుతి రుతుపవనాలు తిరోగమనం పట్టగా.. కొండ ప్రాంతాలు మంచుతో కమ్మేయబడి ఉంటున్నాయి. కొన్ని చోట్ల వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం చేస్తున్నారు.* **- ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, అక్టోబర్ 12**



హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్లే ఎన్‌హెచ్ 44 రహదారిని ఉదయం 7 గంటలకు కమ్ముకున్న పొగమంచు



రాథోడ్ గణేశ్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జైనూర్‌లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



మర్సుకోల సరస్వతికి టికెట్ ఇవ్వాలని వాంకిడిలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



గాంధీభవన్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

# కాంగ్రెస్‌లో గడబిడ

### హస్తం పార్టీలో ముదురుతున్న టికెట్ల పంచాయితీ

- హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుటే ధర్నాలు..
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో బయటపడుతున్న లుకలుకలు
- వేరే వారికి టికెట్ ఇస్తే మద్దతిచ్చేది లేదని తేల్చి చెబుతున్న సొంత పార్టీ నేతలు

.. మధ్యపేజీలో

**కాంగ్రెస్ పార్టీలో** టికెట్ల గడబిడ మొదలైంది. నాకే టికెట్ ఇవ్వాలని ఒక వర్గం, ఎదుటి వర్గానికి టికెట్ ఇస్తే సహకరించేది లేదని మరోవర్గం.. ఇలా పంచాయితీకి దిగుతున్నాయి. ఏకంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుట ధర్నాలకు దిగాయి. ఆదిలాబాద్ కాంగ్రెస్ టికెట్ కంది శ్రీనివాస్ రెడ్డికి ఇస్తే మేం మద్దతు తెలుపమని ప్రత్యర్థి వర్గం ఆందోళనలు నిర్వహించాయి. ఆసిఫాబాద్ టికెట్ శ్యాంనాయక్‌కు ఇస్తే సహకరించమని ఎదుటి వర్గం ఇలా ఆందోళనకు దిగాయి. మిగతా నియోజకవర్గాల్లో కూడా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం వర్గపోరుతో కొట్టుమిట్టాడుతోంది. ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో ఎవరికీ సహకరించాలో తెలియక ద్వితీయ శ్రేణి కార్యకర్తలు, నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఒకరికి సహకరిస్తే.. మరొకరి నుంచి ఇబ్బందులు తప్పవని అయోమయంలో ఉన్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## రివాల్వర్ ఎత్తుకెళ్లి.. అత్తను కాల్చి..

- గుండ్లసింగారం ఘటనపై కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ విచారణ
- సీపీకి పూర్తి నివేదిక
- కానిస్టేబుల్ ప్రసాద్‌పై చోరీ కేసు

..వివరాలు 2లో